సీసీ రోడ్డు పనుల పరిశీలన

శేరిలింగంపల్లి/రాయదుర్గం: దశలవారీగా కాలనీలు, బస్తీలలో సీసీరోడ్లు వేస్తామని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి స్పష్టం చేశారు. రూ.59 లక్షలతో నానక్‌రాంగూడలో, రూ.30 లక్షలతో నేతాజీనగర్‌లో చేపట్టిన సీసీరోడ్డు పనులను ఆయన గురువారం పరిశీలించారు. అనంతరం ఆయా ప్రాంతాల స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్‌లోని కాలనీలు, బస్తీలలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ రషీద్ ,వర్క్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్, నాయకులు శివాసింగ్, కైలాష్‌సింగ్, ప్రకాశ్‌సింగ్, శ్రీకాంత్‌రెడ్డి, లోకేందర్‌రెడ్డి, సుబన్ బబ్లూసింగ్, విశాల్‌సింగ్, శివరాజ్‌సింగ్, భిక్షపతి, రవీందర్‌సింగ్ పాల్గొన్నారు.

సోమ రాజన్నకు ఘన నివాళి



సోమ రాజన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మియాపూర్: కష్టజీవుల పక్షాన రాజీలేని పోరాటం చేసిన నాయకుడు అమరజీవి కామ్రేడ్ సోమ రాజన్న అని ఎంసీపీఐయూ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదంశెట్టి రమేష్ అన్నారు. మియాపూర్ స్టాలిన్‌నగర్‌లో గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో సోమ రాజన్న వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పీడిత పక్షాన పలు పోరాటాలు చేసిన నేత సోమరాజన్న అని అన్నారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్‌కుమార్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు తాండ్ర కళావతి, ఇస్లావత్ దశరథ్ నాయక్, కమిటీ సభ్యులు పి. భాగ్యమ్మ, ఎం. రాణి, తుడుం పుష్పలత, సభ్యులు పాల్గొన్నారు.

పైపులైన్ లీకేజీలకు మరమ్మతులు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని వివిధ కాలనీల్లో ఏర్పడిన మంచినీటి పైపులైన్ లీకేజీలకు మరమ్మతులు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. జలమండలి డీజీఎం నాగప్రియ, మేనేజర్ రూప్సీలకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో ఈస్ట్ సాయినగర్, వెస్ట్ సాయినగర్, ఫేజ్ టు, ఎల్లమ్మబండ, పీజేఆర్ నగర్ కాలనీ, మహంకాళినగర్ కాలనీల్లో మంచినీటి పైపులైన్ లీకేజీతో మురుగునీరు చేరి మంచినీరు కూడా కలుషితమవుతుందని వివరించారు. నెలలు గడుస్తున్నా సంబంధిత అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే లీకేజీలకు మరమ్మతులు చేపట్టాలని, లేకుంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కమలాకర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కేశవరావు, ఎత్తరి రమేష్, సురేష్, అమర్‌నాథ్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.


వైభవంగా మహా పడిపూజ



పడిపూజలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి వెంకట్‌రావునగర్‌కాలనీ రోడ్డు నంబర్ 8లో అంకెన్‌పల్లి హరీష్ గురుస్వామి ఆధ్వర్యంలో రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో గురువారం అయ్యప్పస్వామి మహా పడి పూజను వైభవంగా నిర్వహించారు. పూజలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొన్నారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావును హరీష్ గురుస్వామి సన్మానించారు.

యాచకుడు మృతి



చందానగర్: ఓ యాచకుడు మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. గురువారం ఉదయం 7 గంటలకు నల్లగండ్ల ఫ్లైఓవర్ కింద గుర్తు తెలియని వృద్ధుడు (65) పడి ఉండడాన్ని పోలీస్ పెట్రోలింగ్ సిబ్బంది చూశారు. అప్పటికే అతను మృతి చెంది ఉండడాన్ని గమనించారు. కేసు నమోదు చేసుకొని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

ఉద్యమకారులకు అండగా నిలిచింది కాంగ్రెస్ పార్టీనే

పటాన్‌చెరు టౌన్: ఉద్యమకారులకు అండగా నిలిచింది కాంగ్రెస్ పార్టీనే అని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి అన్నారు. గురువారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ సంపదను దోచుకొని తెల్లాపూర్‌లో 400 కోట్ల బినామీ ప్రాజెక్టుతో కోట్లు గడిస్తున్న వ్యక్తి మాజీ మంత్రి హరీష్‌రావు అని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డిని తెలంగాణ ద్రోహి అని అనడం సిగ్గుచేటన్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులు ఉద్యమకారులను నిర్లక్ష్యం చేస్తే సీఎం రేవంత్‌రెడ్డి వారికి కోటి రూపాయల నగదుతో పాటు 300 గజాల ఇంటి స్థలం ఇస్తే చూసి ఓర్వలేక నిందలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ పీసీసీ కార్యదర్శి మతిన్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్ కే అతిక్, పట్టణ కార్యదర్శి పాషా ఉపాధ్యక్షులు యువరాజ్, సాయిలు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ జరిగేనా..?

10 సంవత్సరాలుగా ముందుకు సాగని పనులు

- రోడ్లపై పార్కింగ్.. ఫుట్‌పాత్‌ల ఆక్రమణ
- హైటెక్ సిటీకి వెళ్లే ఉద్యోగులకు తప్పని తిప్పలు
- వాహనదారులు, పాదచారుల కష్టాలు వర్ణణాతీతం
- ట్రాఫిక్ చక్రబంధంలో మూసాపేట





మూసాపేట చౌరస్తా నుంచి మున్సిపల్ ఆఫీస్ వరకు వెళ్లాలంటే ట్రాఫిక్ జంజాటం. వాహనదారులతో పాటు స్థానిక ప్రజలు కూడా ట్రాఫిక్‌తో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఆఫీసుల సమయంలోనే ట్రాఫిక్ అంతరాయం కలిగేది. నానాటికీ ట్రాఫిక్ పెరిగిపోతోంది. ఒకప్పుడు కూకట్‌పల్లిలో ట్రాఫిక్ పద్మవ్యూహాన్ని తప్పించుకునేందుకు మూసాపేట చౌరస్తా నుంచి కైత్లాపూర్ మీదుగా హైటెక్‌సిటీ, మాదాపూర్‌కు వెళ్లేవారు. ఇప్పుడు మూసాపేట అంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. మున్సిపల్ కార్యాలయానికి వివిధ శాఖల అధికారులు ఈ రోడ్డు నుంచే రాకపోకలు సాగిస్తారు. వారు కూడా ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారే. అయినా పరిష్కారానికి మొగ్గు చూపకపోవటంపై స్థానిక ప్రజలు, వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

– మూసాపేట

విస్తరణకు ఇంకా అడ్డంకులు..

భవిష్యత్‌లో మరింత ట్రాఫిక్ పెరుగుతుందనే ఆలోచనతో మూసాపేట చౌరస్తా నుంచి ఆంజనేయనగర్ చౌరస్తా వరకు 100 అడుగుల మేర రోడ్డు విస్తరణ పనులు పది సంవత్సరాల క్రితం ప్రారంభమయ్యాయి. చౌరస్తా నుంచి రోడ్డుకు ఆనుకుని ఉన్న షాపులు, భవన యజమానులకు పరిహారం చెల్లించి కొన్నింటిని తొలగించారు. మరికొన్నింటిని తొలగించాల్సి ఉంది. వాటిని తొలగించకపోవటంతో రోడ్డు విస్తరణ పనులు ఆగిపోయాయి. దీంతో రోజు రోజుకు ట్రాఫిక్ సమస్య తీవ్రతరమవుతున్నది. ఈ మార్గం గుండా హైటెక్ సిటీ, మాదాపూర్‌కు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇందుకు అనుగుణంగానే కైత్లాపూర్ వద్ద అయ్యప్ప సొసైటీకి వెళ్లే దారిలో నూతనంగా బ్రిడ్జి నిర్మించారు. హైటెక్ సిటీ షైటవర్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ డైవర్షన్‌లు, రోడ్డును విస్తరించారు. కానీ మూసాపేట చౌరస్తా వద్ద రోడ్డు విస్తరణ పనులను మాత్రం అలాగే వదిలేశారు. భవన యజమానులతో మాట్లాడి వాటిని తొలగించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ట్రాఫిక్ సమస్యకు ప్రధాన కారణం...

100 అడుగుల రోడ్డు విస్తరణ జరిగిన తర్వాత ఫుట్‌పాత్ నిర్మించాల్సి ఉంటుంది. కానీ రోడ్డు విస్తరణ పనులు సంవత్సరాలు గడిచినా జరుగకపోవడంతో సుమారు కోటిన్నర రూపాయలతో ఫుట్‌పాత్‌ను నిర్మించారు. రెయిలింగ్ కూడా ఏర్పాటు చేశారు. కానీ కొన్ని రోజులకు రెయిలింగ్‌ను తొలగించారు. దీంతో చిరువ్యాపారులు ఫుట్‌పాత్‌పై తమ సామగ్రిని ఉంచి రోడ్డుపై వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఆయా చిరువ్యాపారుల వద్దకు వచ్చే వినియోగదారులు రోడ్డుపైన వాహనాలను నిలుపుతుండటంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. మూసాపేట చౌరస్తా నుంచి ఆంజనేయ చౌరస్తా వరకు వివిధ పార్టీల నాయకులు షాపులను ఏర్పాటు చేశారు. సుమారు వందల కొద్దీ షాపులు ఉండటంతో ట్రాఫిక్ సమస్య పెరుగుతోంది. అంతేకాకుండా రాత్రి సమయాల్లో వాహనాలను రోడ్డుకు ఇరువైపులా పార్క్ చేస్తుండడంతో రోడ్డు కుచించుకుపోయింది. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మూసాపేట రోడ్డును విస్తరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

మూసాపేట వెళ్లాలంటేనే జంకుతున్నాం



హైటెక్ సిటీకి వెళ్లాలంటే ఒకప్పుడు మూసాపేట గుర్తుకు వచ్చేది. కానీ ఇప్పుడు ఏదైనా పని నిమిత్తం మూసాపేట వెళ్లాలంటేనే ట్రాఫిక్‌తో భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. గంటల కొద్దీ సమయం వేచి చూడాల్సిందే. ఇక స్థానిక ప్రజలు రోజూ ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో.

– అనిల్, ప్రశాంత్‌నగర్ నివాసి

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

మియాపూర్: మియాపూర్ దీప్తిశ్రీనగర్ కాలనీ ధర్మపురి క్షేత్రంలో శ్రీ విజయ దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవాలు ఈ నెల 13 నుండి 15వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ధర్మపురి క్షేత్రం నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13వ తేదీ గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షా బంధనం, ధ్వజారోహణం, అమ్మవారికి మంగళ స్నానాలు, అభిషేకం, హోమాలు సాయంత్రం పల్లకిసేవ, సాంస్కృతిక కార్యక్రమాలు, 1వ తేదీ శ్రీ చక్రం అభిషేకం, వరికం కులతో సహస్ర నామార్చన, సాయంత్రం జయంతి సావిత్రిచే హరికథా గానం, పల్లకి సేవ, 15వ తేదీ శ్రీ జ్యోతిర్మయి ఆత్మలింగేశ్వరుల కల్యాణం జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

రేపు 'టీహబ్'లో హెల్త్ కేర్ సమ్మిట్

రాయదుర్గం: హైదరాబాద్ నాలెడ్జిసిటీలోని 'టీహబ్'లో శనివారం ఉదయం 9గంటలకు నాల్గవ హెల్త్ కేర్ సమ్మిట్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ' హైప్ వర్సెస్ రియాలిటీ: న్యూ జెన్ టెక్నాలజీ ఇన్ హెల్త్‌కేర్ డెలివరీ' అనే అంశంపై ప్రత్యేక చర్చా కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్, ఏఐజీ ఆస్పత్రుల డైరెక్టర్ డాక్టర్ జీవీరావు, డాక్టర్ వి మోహన్, పలువురు వైద్యులు పాల్గొంటారు.

'సండే ఈవినింగ్ టాక్'

రాయదుర్గం: బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని శాంతిసరోవర్‌లో ఆదివారం 'సండే ఈవినింగ్ టాక్'ను సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు జరుగుతుంది. కార్యక్రమంలో భాగంగా 'లెర్న్ 5 థింగ్స్ టు కీప్ అండ్ 5 థింగ్స్ టు త్రో అవే' అనే అంశంపై లండన్‌కు చెందిన విద్యావేత్త, జిమ్‌ర్యాన్ ఉపన్యసిస్తారు.

ముష్కీ చెరువు బఫర్‌జోన్‌లో కబ్జాలు

పీఎస్‌లో ఫిర్యాదు చేసిన ఇరిగేషన్ ఏఈ

గచ్చిబౌలి: గచ్చిబౌలి టీఎన్‌జీఓస్‌లోని ముష్కీ చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ కబ్జాకు గురవుతుందని ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్ రెడ్డి గురువారం గచ్చిబౌలి పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ముష్కీ టీఎన్‌జీఓస్ కాలనీలో ప్లాట్లు అలాట్ అయ్యాయని కొందరు వ్యక్తులు మట్టి నింపి, ఫెన్సింగ్ వేసుకొని బోర్డులు పాతారు. గత మార్చి, ఏప్రిల్ నెలలో ఇదే మాదిరిగా చదును చేసి ప్లాట్లుగా విభజించి బేస్‌మెంట్లు కట్టడంతో ఫిర్యాదు అందుకున్న శేరిలింగంపల్లి టౌన్‌ప్లానింగ్ అధికారులు కూల్చివేసి బోర్డులను తొలగించారు. తాజాగా మళ్లీ ముష్కీ చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో రాతి కడీలు, తీగలతో ఫెన్సింగ్ వేసి, ఆరు ప్లాట్లుగా విభజించి బోర్డులు నాటారు. స్థానికుల నుంచి ఫిర్యాదు రావడంతో ఏఈ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.





ముష్కీ చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో వెలసిన ప్లాట్లు, మట్టి పోసిన దృశ్యం

చిన్నారికి అరుదైన శస్త్రచికిత్స

మాదాపూర్: చిన్నారికి అరుదైన శస్త్రచికిత్స చేసి ప్రాణాలను కాపాడారు మెడికవర్ ఆస్పత్రి డాక్టర్లు. మాదాపూర్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో గురువారం మెదులో బ్లాస్టోమా బ్రెయిన్ ట్యూమర్ సర్జరీకి సంబంధించి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పైన్ సర్జన్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ అక్షర (12) తరగతి గదిలో తరచు నిద్రపోవడం గమనించిన టీచర్లు తల్లి దండ్రులకు విషయాన్ని తెలియజేశారు. వారు మెడికవర్ ఆసుపత్రి వైద్యులను సంప్రదించగా అక్షరకు మెదడులో ట్యూమర్ ఉన్నట్టు గుర్తించారు. క్లిష్టమైనదిగా ఉండడం వల్ల ఆపరేషన్‌లో పక్షవాతం, ప్రాణాపాయం వంటి సమస్యలు ఉంటాయన్నారు. డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి మొదట ట్యూమర్‌ని తొలగించారు. ఆపరేషన్ తరువాత హైడ్రోసెఫలస్ అనే సమస్యకు గురవడంతో వెంట్రికులో పెరిటోనియల్ షంట్ కోసం రెండో సర్జరీ చేయాల్సి వచ్చిందన్నారు. అనంతరం మూడు నెలల పాటు కోమాలోకి వెళ్ళింది. చికిత్స అనంతరం కోమానుంచి బయటి పడింది. కార్యక్రమంలో డాక్టర్ నిత్య పాలపాటి ,సిబ్బంది పాల్గొన్నారు.



చిన్నారి అక్షరతో డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, వైద్యులు

సమ్రీన్ కౌసర్‌కు పీహెచ్‌డీ



రాయదుర్గం: మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలో రసాయనశాస్త్ర పరిశోధక విద్యార్థిని సమ్రీన్ కౌసర్‌కు గురువారం పీహెచ్‌డీ ప్రకటించారు. స్కూల్ ఆఫ్ సైన్సెస్‌లోని కెమిస్ట్రీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఖాసిమ్‌ఉల్లా పర్యవేక్షణలో 'బయోలాజికల్ యాక్టివ్ మాలిక్యూల్స్ మెథడాలజీస్' అంశంపై థీసిస్‌ను సమర్పించారు.

నేడు శంకుస్థాపనలు

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో శేరిలింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్లలో అభివృద్ధి పనుల్లో భాగంగా రూ.3.12 కోట్ల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయనున్నారు. శుక్రవారం 3 గంటలకు శేరిలింగంపల్లిలో రూ.1.03 కోట్లు, గచ్చిబౌలిలో రూ.1.43 కోట్లు, కొండాపూర్‌లో రూ.66 లక్షలతో చేపట్టే సీసీరోడ్ల పనులకు శంకుస్థాపన చేస్తారు. కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్, హమీద్‌పటేల్, గంగాధర్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ అధికారులు పాల్గొంటారు.

అలరించిన 'రంగభూమి'

మాదాపూర్: చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలతో సందర్శకులను ఆకట్టుకున్నారు. మాదాపూర్‌లోని శిల్పకళావేదికలో గురువారం సిస్టర్ నివేదిత స్కూల్ విద్యార్థులు రంగభూమి పేరిట 35వ వార్షిక సాంస్కృతిక మీట్ నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు పలు సాంస్కృతిక, దేశభక్తి గీతాలను, నృత్యాలను ప్రదర్శించి అలరించారు. కార్యక్రమంలో చైర్మన్ పి. సుధాకర్‌రావు, కరస్పాండెంట్ యం .హరిహరప్రసాద్, ప్రిన్సిపల్ టి.లలితాకుమారి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

జిన్నారం (పటాన్‌చెరు): గుమ్మడిదల మండలంలోని వీరన్నగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయ హుండీని గురువారం లెక్కించారు. 78 రోజుల హుండీ ఆదాయం 15 లక్షల 35 వేల 63 రూపాయలు వచ్చింది.

సిద్ధిఖీనగర్‌లో 6 భవనాలు సీజ్

20 మంది యజమానులకు నోటీసులు జారీ



సిద్ధిఖీనగర్‌లో బిల్డింగ్‌ను సీజ్ చేసిన సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు

గచ్చిబౌలి: సిద్ధిఖీ నగర్‌లో అక్రమ నిర్మాణాల సీజ్ ప్రక్రియ మొదలైంది. గత కొద్ది రోజులుగా అక్రమ నిర్మాణాల లెక్కలు తేల్చేందుకు శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సర్వే చేపట్టారు. ఈ క్రమంలో పోలీసు బందోబస్తు మధ్య గురువారం ఆరు భవనాలను సీజ్ చేశారు. దీంతో అక్రమ నిర్మాణదారులకు ముచ్చెమటలు పడుతున్నాయి.

భవనం ఒరిగిన ఘటనపై..

సిద్ధిఖీనగర్‌లో ప్లాట్ నంబర్ 1639లో 50 చదరపు గజాల స్థలంలో జి ప్లస్ ఫోర్ భవనం నిర్మించారు. నవంబర్ 19న ఆ భవనం పక్కకు ఒరగడంతో నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రమాదకరంగా ఉండటంతో జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారుల ఆదేశాలతో భవనాన్ని కూల్చివేశారు. ఈ క్రమంలోనే అధికారుల ఆదేశాలతో అక్రమ నిర్మాణాలను గుర్తించారు. శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. అండర్ సెక్షన్ 451–ఏ ఆఫ్ జీహెచ్‌ఎంసీ యాక్ట్ 1955 ప్రకారం అక్రమ నిర్మాణాలను సీజ్ చేస్తున్నట్టు ఏసీపీ తెలిపారు. ఇప్పటికే 20 భవనాల యజమానులకు నోటీసులు జారీ చేశామని, మరి కొంతమందికి నోటీసులు ఇవ్వాల్సి ఉందన్నారు. సిద్ధిఖీనగర్‌లో నిర్మాణంలో ఉన్న భవనాలకు నోటీసులు ఇచ్చి సీజ్ చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

మందుబాబులకు జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమాన, జైలు విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ట్రాఫిక్ సీఐ లాలూనాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్‌లో ఆరుగురిని పట్టుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన వాహన దారులను గురువారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా ఇద్దరికి రూ. 2 వేలు, మరో ఇద్దరికి రూ.1500, మిగతా ఇద్దరికి వెయ్యి చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

PUBLIC NOTICE

The General Public / Financial Institutions / Banks are hereby informed by M/s. APSFC, Ramachandrapuram Branch that 1. Smt Kollipara Sravanthi, W/o Sri Kollipara Ravi Kumar, Aged about 45 Years, R/o. Plot No.23, Model Colony, Near ESI Hospital, Hyderabad and 2. Sri Kollipara Ravikumar, S/o. Sambasiva Rao Kollipara, aged about 49years, D/o. 3-7, Pamidimukkala(M), Hanumanthapuram, Krishna Dist, Andhra Pradesh have agreed to offer the following Schedule Properties as Collateral Security by way of Deposit of Title Deeds against the

Term Loan sanctioned to M/s. Jricon Pharma Private Limited, Plot No. S-10, Sy. No. 32*, Biotech Park, Phase III, Kariepalle (V), Markook (M), Siddipet District by way of Deposit of Title Deeds to APSFC, Ramachandrapuram Branch. The Borrower/ Surety is entitled to the schedule properties by virtue of Regd. Deed of Sale Doc. Nos. 3843/2008, dated 24.05.2008 and 1860/2016, dated 17.03.2016 with the office of the Sub Registrar, Rangareddy & Gandipet. Except these Documents they are not having any other Documents for the schedule properties and they are the sole owners of these properties. Hence, anyone having any objections for this proposed mortgage may kindly intimate the undersigned in writing within Seven Days from the date of this notification. Otherwise this property will be construed as having clear title and will be taken for Mortgage and subsequent objections if any will not be entertained/ binding on us.

SCHEDULE OF PROPERTIES

The Property belongs to Smt Kollipara Sravanthi. Regd. Sale Deed Doc. No. 3843/2008, dated 24.05.2008:

Freehold interest in all Semi Finished Flat No. 102, Block – D with a Built Up Area of 1875 Sq. Feet along with undivided share of Land admeasuring 65 Sq. yards out of the total land admeasuring 20332 Sq. yards together with proportionate undivided share in common areas, amenities and appertenant in the A schedule property situated at Kothaguda (V), Serilingampally (V), Rangareddy District and bounded by:

Boundaries of Entire First Floor:
North: Open to Sky, South: Open to Sky,
East: Corridor and West: Open to Sky.

The Property belongs to Sri.Kollipara Ravikumar. Regd. Sale Deed Doc. No. 1860/2016, dated 17.03.2016:

Freehold interest in all that Semi Finished Flat bearing No.101 of entire 1st Floor of "Sreenidhi Pearls Block-D" on Plot bearing No.81/10 (Old No.10, Venture – II) having a built-up area of 2500 Square Feet (including common areas and Two car Parking(s)) along with an undivided share of land admeasuring 96.53 Square Yards (Out of 432.57 Sq.Yds)in Sy.No.77(PART), situated at Vadhapur Village, Serilingampally Mandal, GHMC Serilingampally, Rangareddy District and bounded by:

Boundaries of Entire First Floor:
North : Corridor, Stair Case, Lobby and Lift
South : Open to Sky, East: Open to Sky
West : Open to Sky

Sd/-
SENIOR BRANCH MANAGER
A. P. State Financial Corporation
Ramachandrapuram Branch,
(Ph. No. 9949338605 & 9949809869);
Plot Nos. 38 & 39, Ground Floor,
APSFC Building, Behind ICICI Towers,
Hyderabad – 500 032.

విజేతలకు బహుమతులు పంపిణీ

పటాన్‌చెరు: విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారిని జిల్లా స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యాదగిరి, తహసీల్దార్ రంగారావు, సీఐ వినాయక్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల సర్వే ప్రారంభం

జిన్నారం (పటాన్‌చెరు): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల సర్వే కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు వార్డులలో చైర్‌పర్సన్ రోజా బాల్‌రెడ్డి, కమిషనర్ మంగతాయారు పర్యటించి దరఖాస్తుదారులతో మాట్లాడారు. దరఖాస్తుదారులు ఖచ్చితమైన సమాచారాన్ని ఇవ్వాలన్నారు. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ నెలాఖరు వరకు కొనసాగుతుందన్నారు. ఇంటికి వచ్చే అధికారులకు సిబ్బందికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మేనేజర్ మల్లికార్జున్ ,ఆర్వో నర్సింలు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఆర్పీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడలూ అవసరమే

కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

చందానగర్ : విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియంలో సన్‌షైన్ గ్లోబల్ స్కూల్ ఖేల్ మహోత్సవం 2024 నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, ఏసీపీ కృష్ణ ప్రసాద్, హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ వీరేశంగౌడ్, రాష్ట్ర యువజన నాయకులు రాగం అభిషేక్ యాదవ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ పవన్‌కుమార్, ప్రిన్సిపల్ రాధిక, ఉపాధ్యాయులు చిన్మయి, వాణి పాల్గొన్నారు.



విజేత విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అతిథులు